## కాకతీయుల సంస్కృతి వారసత్వాన్ని మరచిపోవద్దు



తొలి సమయం కొత్తగూడ 20 మే 2026

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 12వ శతాబ్దపు కాకతీయుల కాలానికి చెందిన పురాతన సనాతన శివాలయం వద్ద హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా డిఎల్పిఓ స్వరూప రాణి, ఎంపీడీవో పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఆలయ చారిత్రక వైభవం, శిల్పకళా విశిష్టత, కాకతీయుల సంస్కృతి వారసత్వాన్ని గుర్తు చేస్తూ హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ఇటువంటి చారిత్రక కట్టడాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువతకు చరిత్రపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి, మండల హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం.డి. రసూల్, మండల కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి సునీల్, పంజరబోయిన శ్రీను, పాపాని శ్రీనివాస్, షాజహాన్, రాజేష్, వాంకుడోత్ రాములు, మండల మరియు గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ హెరిటేజ్ వాక్ ద్వారా గూడూరులోని పురాతన ఆలయ ప్రాధాన్యం మరోసారి వెలుగులోకి వచ్చి, స్థానికులకు గర్వకారణంగా నిలిచింది.


## సడక్ బంద్ రైతు సమస్యల పరిష్కారానికి డిమాండ్




తొలి సమయం, ఇల్లందు;మే, 20:

ఇల్లందు పట్టణంలో అఖిలభారత రైతుకూలి సంఘం (ఏ .ఐ. కె .ఎం .ఎస్) ఆధ్వర్యంలో గురువారం సడక్ బంద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. రైతులు చేతుల్లో ప్లకార్డులు, జెండాలు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్నను వెంటనే గోదాములకు తరలించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బకాయిలను రైతుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలని కోరారు. అలాగే రైతులకు అవసరమైన గోనె సంచులను ప్రభుత్వం ఉచితంగా అందించాలని, వర్షాలకు తడిసిన మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంఘ కార్యకర్తలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సై రహీం సేవలు మరువలేనివి కాంగ్రెస్ నాయకులు



తొలి సమయం, పండితాపురం.మే, 20:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పదవీ విరమణ పొందిన ఎస్సై రహీం, జరీనా బేగం దంపతులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీస్ శాఖలో దాదాపు 40 ఏళ్లపాటు ఎలాంటి మచ్చ లేకుండా విధులు నిర్వహించిన రహీం గారి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. వరదల్లో ప్రాణాలు కాపాడటం, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వర్తించడం, ఇంటెలిజెన్స్ విభాగంలో సమర్థంగా పని చేయడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత రహీం గారు మాట్లాడుతూ తనపై చూపిన ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేనివని, పోలీస్ శాఖలో చేసిన సేవలకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికుడు మృతి

తొలి సమయం కొత్తగూడ 20 మే 2026

ములుగు జిల్లా కేంద్రంలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న బోడ సాంబయ్య వడదెబ్బకు గురై మృతి చెందారు. మధ్యాహ్న సమయంలో తీవ్ర ఎండలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్న సాంబయ్య, అస్వస్థతకు గురై మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకుని షెడ్ కింద విశ్రాంతి తీసుకున్నారు. సుమారు గంట తర్వాత తోటి కార్మికుడు ఆయనను తట్టి లేపగా, అప్పటికే సాంబయ్య మృతిచెందినట్లు గుర్తించారు. ఈరోజు జిల్లాలో సుమారు 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవ్వడంతో వడదెబ్బ కారణంగానే ఈ విషాదం జరిగిందని తోటి కార్మికులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. సాంబయ్య ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, సహచర కార్మికులు బోరున విలపించారు. ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చంద్రకళ, కౌన్సిలర్లు, కమిషనర్ జనగాం సంతోష్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అధికారులు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వేసవి ఎండలు తీవ్రం: డాక్టర్ల సూచనలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించండితీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్, అలసట వంటి సమస్యలు పెరుగుతున్నాయి.

**వైద్యులు ప్రజలకు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు:**



మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అవసరం లేకుండా బయట తిరగకండి. తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవాలు తీసుకోండి. బయటకు వెళ్లేటప్పుడు తల కప్పుకునే టోపీ లేదా గుడ్డ ఉపయోగించండి. పలుచని, లైట్ కలర్ పత్తి బట్టలు ధరించండి. ఆకలి లేకపోయినా తేలికపాటి ఆహారం సమయానికి తీసుకోండి. ఎండలో ఎక్కువసేపు పని చేయాల్సి వస్తే మధ్య మధ్యలో నీడలో విశ్రాంతి తీసుకోండి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. తలనొప్పి, తిమ్మిరి, వాంతులు, అధిక చెమటలు, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈ సూచనలు పాటిస్తే వడదెబ్బ వంటి ప్రమాదాలను నివారించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కిరణ్ మిత్ర డానియల్

### - లబ్ధిదారులకు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచన

తొలి సమయం, ఇల్లందు;మే, 20:

ఇల్లందు పట్టణ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండెల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వార్డు ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. వివిధ వార్డుల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలను సందర్శించిన వారు పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ పెండెల రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని



అన్నారు. గృహ నిర్మాణ పనుల్లో పారదర్శకత ఉండాలని, లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సహకరించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎస్కే వాజిద్, జేమ్స్ విక్కీ, ఎండి అన్ను, టౌన్ ప్రెసిడెంట్ బోళ్ల సూర్యం, 20వ వార్డు కౌన్సిలర్ జాఫర్, కోఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి, గోపి కార్తీక్, నరేష్, అశోక్, గంట పృథ్వి, వార్డు ఆఫీసర్ సూర్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడిన నాయకులు గృహ నిర్మాణాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

### - భారీ ర్యాలీ నిర్వహించిన మెడికల్ అసోసియేషన్ సభ్యులు

తొలి సమయం,ఇల్లందు;మే, 20:

ఇల్లందు పట్టణంలో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఎ. ఐ. ఓ సి. డి) పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన మెడికల్ షాపుల బంద్ వందశాతం విజయవంతమైంది. ఆన్లైన్ మందుల అమ్మకాలను రద్దు చేయాలని, కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్లను నిలిపివేయాలని, నకిలీ మందులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ బంద్ చేపట్టారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అసోసియేషన్ ప్రతినిధులు చర్యలు చేపట్టారు. ఈ బందుకు స్థానిక అపోలో, మెడిప్లస్ మెడికల్ షాపులు స్వచ్ఛందంగా సహకరించడం విశేషం. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన మెడికల్ షాప్ యజమానులు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. గుండాల, ఆళ్లపల్లి మండలాలతో పాటు ఇల్లందు పరిధిలోని




అన్ని మెడికల్ షాపులు బంద్‌లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ కిరణమిత్ర, డీఎస్పీ వెంకన్నబాబు, సీఐ సురేష్ కుమార్, రెవెన్యూ అధికారులు సహకారం అందించారు.

## కాంగ్రెస్ నేత తంగళ్ళపల్లి వెంకన్నకు నివాళులు



తొలి సమయం కొత్తగూడ 20 మే 2026

భూక్యా మురళీ నాయక్ గూడూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగళ్ళపల్లి వెంకన్న ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన నేపథ్యంలో, ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ట వెంకన్న, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిరం శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ చంటి స్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎం.డి. రసూల్, జిల్లా సహాయ కార్యదర్శి వీరస్వామి, మండల నాయకులు తంగళ్ళపల్లి సునీల్, రాజేష్, షాజహాన్, తంగళ్ళపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. వెంకన్న పార్టీకి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన మరణం పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ




తొలి సమయం, ఇల్లందు;మే, 20;

ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఎన్. హెచ్. ఆర్. సి & డబ్ల్యూ. ఈ.వో) ఆధ్వర్యంలో ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ చైర్మన్ ఎండి మొహినుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు డా. రవిబాబు, సూపరింటెండెంట్ హర్షవర్ధన్, రాంనివాస్, భవత్ దేవేందర్, సింధు, సుధ, మాధురిలను శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ కునుకుల సత్యం, మండల అధ్యక్షురాలు శిరీషా, శ్రావణి, విజయ, లావణ్య, ఎండి హబీబ్, నర్సింహారావు, మదగాని నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.